QJR-1-TE

# యేసు పునరుత్థానపు చర్చ. శీర్షిక  1.

**అనౌన్సర్:** నజరేయుడైన యేసు సిలువ వేయబడి, ఘనముగా సమాధి చేయబడి, మూడవ దినమున మరణమునుండి లేచినాడని క్రైస్తవ సంఘము రెండు వేల సంవత్సరముల నుండి ప్రకటించు చున్నది.

డా. క్రైగ్ ఏ. ఏవాన్స్, : దానికి తగిన సాక్ష్యాదారాలు ఉన్నాయి, మూలాధారాలున్నాయి, ఈ విషములు తటతెల్లము గావించబడుతున్నవి. ఈ సాక్ష్యాలు భలమైన పండితునిగా నా అభిప్రాయము.

**అనౌన్సర్:** ఐతే కొందరు మాత్రం యేసు సిలువలో మరణించక కేవలం స్పృహ మాత్రమే కోల్పోయాడు అందుకే సమాదిలోనుండి లేచి రాగిలిగినాడాని అంటున్నారు. మరికొందరు ఆధునిక పండితులు యేసు సిలువపైనుండి చెత్తకుప్పలో పడవేయబడగా వీదికుక్కలు తినివేసినవి అంటున్నారు. యేసు "పునరుత్థాన ప్రత్యేక్షతలనేవి" కేవలం మతభ్రమలని, దు:ఖము వలన కలిగిన ధర్శనాలని, యేసు శారీరకముగా ప్రత్యక్షము కాలేదని అంటున్నారు.

డా. ఎడ్విన్ యమౌచి, : పునరుత్థానం నిజంగా జరిగియుండక పోతే మేము ఇక్కడకు వచ్చి దీనిని చర్చించము. క్రైస్తవ ఉద్యమం అభివృద్ధి చెంది ఉండేదికాదు.

**డా. గేరి హెబెర్మాస్:** .నాస్తికునిగా పదేళ్ళు జీవించానుజీవితానికి అర్ధంలేదని తలుస్తుండే వాడిని. న సందిపై ఆకులు చెదరి పడుతూ నా కధ ముగిసిపోతుందనుకున్నాను. దీనికర్ధం ఉన్నదా? ప్రత్యేకముగా పునరుత్థానంపై పరిశోధనలు ప్రారంభించాను. మీకు తలుసా? ఈ పరిశోధన ఎటువైపు వెల్తున్నదా అని కొన్ని

సార్లు ఆలోచిస్తుండేవాడిని. చివరికి నేనీ కారడవిలోంచి, నిరాశలో నుంచి బయటపడ్డాను. నాకైతే, జీవితానికొక అర్థమున్నదని పునరుత్థానం చెప్పింది. యేసు క్రీస్తు మృతులలోంచి లేపబడినందున మనకు నిత్య జీవము లభించింది.

**అనౌన్సర్:** చరిత్రలో లభించిన క్రైస్తవ మరియు ఇతర సాక్ష్యాదారాలు మనకు యేమని తెలుపుతున్నవి?

**డా. విలియం లేన్ క్రెగ్, :** మనం యేసును, యేసులనే ఉండనివ్వాలి. ఆయనను తనను గురించి తానే చెప్పకోనివాలి. లేకపోతే, మీ సొంత అభిప్రాయాలను ఆయనకు ఆపాదించి, ఆయన్ను మంచి వానిగా చూపే ప్రయత్నం చేస్తారు. ఇలా చేస్తే మీ లాగే కనిపించే యేసు దీన్లోంచి బైటకొస్తాడు.

**అనౌన్సర్:** యేసు క్రీస్తు నిజంగా మృతులలోంచి లేచాడని ఈ సాక్ష్యాదారాలు నిరూపించడం వలన మీ జీవితం ఏవిదంగా మారిపోతుంది?

**డా. డారెల్ బోక్:** **.**యేసు, ఆయన చెప్పిన వ్యక్తియే ఐతే. అందరం ఆయనకు లెక్క అప్పగించవలసి వస్తుంది. ఇది ఎంతో భాదాకరమైన విషయం.

**అనౌన్సర్:** జాన్ ఆంకర్ బర్గ్ షోయొక్క ప్రత్యేక కార్యక్రమంలో కలుసుకొని ప్రసిద్ధ చరిత్రకారులు, వేదాంత పండితులు భూగర్భ శాస్త్రజ్ఞుల చర్చలను తప్పక చూడండి.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : నేటి కార్యక్రమ ప్రారంభంలో డా. అంటోనీ ఫ్లెవ్ మరియు డా. గేరి హబెర్మాస్ మధ్య జరిగిన చర్చను మొదట చూపిస్తున్నాను.

మా పుస్తకశాలలో ఉన్న శీర్షికలోనుంచి:**"The BATTLE to Discredit the Bible"** లోని కొన్ని భాగములు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఇద్దరు ప్రత్యేకమైన అతిధులు నేటి మన కార్యక్రమంలో చర్చించబోయే అంశము: యేసు మృతులలోనుంచి లేచాడా? వీరు: డా. అంటోనీ ఫ్లెవ్ వేదాంతపరంగా అందరికన్నా పెద్ద నాస్తికుడని పలువురు ఇతన్ని గురించి అనుకునేవారు, ఈయన **23** పుస్తకాలను వ్రాసారు, ఆయన వ్రాతలలో కొన్ని, **Hume's Philosophy of Belief, God and Philosophy, Introduction to Western Philosophy, The Presumption of Atheism and Other Philosophical Essays on God, Freedom,** మరియు **Immortaality.**

రెండవ అతిధి డా. గేరి హబెర్మాస్, ప్రసిద్ధ క్రైస్తవ వేదాంతి, చరిత్రకారుడు, యేసు క్రీస్తు పునరుత్థానమును గురించిన సాక్ష్యాలు మరియు చారిత్రిక స్కాక్ష్యాలు క్షుణ్ణంగా తెలుసిన వారని పలువురు నమ్ముతున్నారు. గెరి **21** పుస్తకలు వ్రాసారు, వాటిలో **The Historical Jesus: Ancient Evidence for the Life of Christ, In Defense of Miracles, and Why Believe? God Exists! Gentlemen,** మీరు వచ్చినందుకు సంతోషం.

డా. గేరి హబెర్మాస్, ఈ కార్యక్రమాన్నిప్పుడు చూస్తున్న ప్రజలు, యేసు మృతుల్లోంచి లేచాడా అనే చర్చను విని, చరిత్రలో దీనిని గురించి సాక్ష్యాదారాలున్నాయా అని మీరు తెలుస్తూ ఉన్నారనుకుంటున్నాను. **Newsweek** మరియు **Time** వంటి మాసపత్రికలలో ఆరునెలలకు ఎనిమిది నెలలకు ఒకసారి "యేసును

గురించిన దర్శనము" అని చెబుతుంటాయి. ఆ పత్రికలలో "వాటికి సాక్ష్యాదారాలు అరుదు" వంటి అనేకమైన విషయాలను చదువుతారు. అటువంటి సమయములో మీరు **Historical Jesus** అనే పుస్తకాన్ని వ్రాసారు. మిచిగాను రాష్ట్రంలో మీరు **Ph.D.** చేస్తున్న కాలంలో మీరు నాస్థికులని చెప్పారు. ఐతే ఈ **Ph.D.** పరిశోదన మిమ్మల్ని క్రీస్తు విశ్వాసిని చేసిందని చెప్పారు. దీన్ని విమర్శించే పండితులు, కనీసం **12** చారిత్రిక సత్యాలను అంగీకరిస్తున్నారని చెప్పారు. దీనిని గురించి వివరించండి. మొదట మీరు ప్రారంభించండి.

**డా. గేరి హెబెర్మాస్:** .మంచిది జాన్, కొన్ని ముఖ్యాంశాలను చెబుతున్నాను. యేసు క్రీస్తు సిలువపైన మరణించాడని అందరూ తలుస్తున్నారు. జాన్ క్రోస్సాన్ మరియు జీసను సేమినరీలోని కొందరు ఆదికాల ప్రపంచములో ఇది సత్యమని అందరూ అంగీకరించారని చెబుతారు. యేసును సమాధి చేసారు, నిజమే దీనివలన శిష్యులు ఎంతో నిరాశకు గురి అయ్యారు. అది, శూన్య సమాధి అని పలువురు పండితులు అంగీకరించినా, ఈ అంశానికి పెద్దల ఒప్పుదల లభించలేదు. తమకు కలిగిన అనుభవాల్ని బట్టి యేసు మృతులలోంచి లేచాడని శిష్యులు నమ్మడమే ఈ పట్టికలోని ముఖ్యమైన అంశంకావచ్చు. తత్ఫలితంగా వారు మారిపోయారు. యేసు పునరుత్థానమే వారి ప్రధానాంశము, ఇదే వారు యెరూషలేములో ప్రకటించారు. సంఘుంఉద్భవించినది. ఇక్కడ యాకోబు పౌలులు కనిపిస్తున్నారు. గతంలో అవిశ్వాసులు. ఒకడు కుటుంభంలో నాస్థికుడు, మరొకరు క్రైస్తవుల్ని హింసించిన అన్యుడు. వారు పునరుత్థానుడైన క్రీస్తును చూచినా అనుభవం కలిగిందని నమ్మి క్రీస్తువైపు తిరిగారు.

అంతేకాక, యేసును గురించిన చారిత్రాత్మక సత్యంలోనాతో అంగీకరించిన పలువురు పండితులు కూడా ఈ విషయంలో మాత్రంనాతో అంగీకరిస్తూ, దీనిని ప్రారంభస్థలంగా ఉంచుకుని వాదాన్ని ప్రారంభిస్తున్నారు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మంచిది, టోనీ, హేబర్మాస్ సత్యాల్ని గురించి మీరేమంటారు?

**డా. ఆంటోని ఫ్లూ:** .వీటిని నేను వ్యతిరేకించానుగాని, ఔను, అనాలని ఉంది గాని, ఇక్కడ సాక్ష్యాదారాలు మాత్రం ఎంతో అసంతృప్తికరంగా ఉనాయి. మొదటిగా సిలువ వేయబడిన ముఖ్య సంఘటన, ఆతరువాతి సంఘటనలు ఎప్పుడు జరిగాయో ఎవరికీ తెలియదు. యేసు క్రీస్తు పుట్టిన తేదీ తెలియక పోవడం చాలా ఆశ్చర్యకరం నిజమే, మనకు పలువురు ప్రసిద్ధులైన వ్యక్తుల పుట్టిన తేదీలు తెలియవు. మరొక కొరత, మన సాక్ష్యాదారాలు అన్ని విశ్వసించిన క్రైస్తవుల చేతనే వ్రాయబడినాయి. వారిలో ఎవ్వరూ ప్రత్యేక్ష సాక్షులు కారు. యేరూషలేములోని మిగతా ప్రజలెవ్వరూ ఎందుకు క్రీస్తును అంగీకరించలేదో, ఆకాలంలో కలిగాయంటున్న భూకంపాలు, అద్భుతాలు నిజంగా జరిగాయో లేదో తెలిపే సాక్ష్యాదారాలు ఏవీలభించలేదు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : దీన్ని గురించి మీరేమంటారు, గేరీ?

**డా. గేరి హెబెర్మాస్:** .చూడండి ఈ ఆదిమ క్రైస్తవ రచయితలెవ్వరూ ప్రత్యేక్ష సాక్షులు కాదు అంటుండగా, మీరచనలను బట్టి పౌలుకు మినహాయింపు నిస్తున్నారు. ఔనా? పౌలు ప్రత్యక్ష సాక్షి అని నమ్ముతున్నారా?

**డా. ఆంటోని ఫ్లూ:** .అవును నమ్ముతున్నాను. నేను సువార్తల రచయితల్ని గురించి కూడా ఆలోచిస్తున్నాను.

**డా. గేరి హెబెర్మాస్:** .ఔను, పౌలు నిజంగానే ప్రత్యక్ష సాక్షి అని చెప్పగలం. పౌలు వ్రాసిన పుస్తకాలు దీనిని దృవీకరిస్తున్నాయి.

**డా. ఆంటోని ఫ్లూ:** .నిజమే ఔను నిజమే, ఐతే అతడా సమయంలో యెరూషలేములో లేడు.

**డా. గేరి హెబెర్మాస్:** .ఔను, ఐతే అతడు స్తేఫనును రాళ్ళతో కొట్టినప్పుడు అక్కడే ఉన్నాడు. ఐతే అదనపు బైబిలు సమాచారాన్ని అంగీకరించను. దాదాపు అన్ని అంశాలకు అదనపు సమాచారమున్నది.

నేను చెప్పిన సత్యాల పట్టికలోని అన్ని సంగతులు శిష్యులు నిరాశ చెందడం మినహాయించి, అన్ని సంగతులు వారి మానసిక స్థితిని తెలుపుతుంది మిగతా అంశాలన్నిటినీ పౌలు ద్వారా మాత్రమే దృవీకరించగలం. పురాతన అదనపు బైబిలు సాహిత్యంలో వీటిల్లోని అనేకమైన అంశాల్ని కనుగొనగలం.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మీరిప్పుడు విన్న చర్చ, యేసు నిజంగానే మృతుల్లోంచి లేచాడా ? అని. క్రైస్తవులు, క్రైస్తవేత్తరులు వాడులాడుకుని సంభాషించుకునే అంశానికి చెందినది. తగినన్ని చారిత్రిక సాక్ష్యాదారాలు లేవని, ప్రత్యేక్ష సాక్షుల కధనాలు లేవని, క్రీస్తు మరణించిన చాలా కాలం తర్వాత ఆయన్ను గురించి తెలియని వారు వ్రాసారని క్రైస్తవేత్తరులు వాదిస్తుంటారు. అంతేకాక యేసును గురించి సువార్తలలో వ్రాయబడిన సంగతులను దృవీకరించే అంశాలు క్రైస్తవేత్తర గ్రంధాలలో ఎక్కడా కనబడటంలేదని కూడా చెబుతుంటారు. యేసు నిజంగా అంత ముఖ్యుడైతే ఆయన జన్మదినం కానీ, సిలువ దినంకానీ ఎందుకు మనకు తెలియదని ప్రశ్నిస్తుంటారు. ఈ చివరి ప్రశ్న గురించి డల్లాస్ సెమినరీలోని క్రొత్త నిబంధన అధ్యాపకుడైన డా. డార్రెల్ బాక్ తో చర్చించిన విషయాలు వినండి.

పీటరు జెన్నింగ్స్ గారు "నమ్మదగిన సాక్ష్యాదారాలు లభించడం చాలా కష్టమని సందేహించాము" అంటూ [**The Search for Jesus, ABC,** జున్, **2000]** అనే తన ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించాడు. నమ్మదిగిన సాక్ష్యం లభించడం కష్టమనడమేకాక, చరిత్రలో యేసు జీవితాన్ని గురించిన సాక్ష్యం చాలా తక్కువగా ఉన్నాడని చెప్పాడు. ఇది నిజమేనా?

**డా. డారెల్ బోక్:** **.**లేదు, నిజం కాదు. అధికమైన మోతాదులో చరిత్ర ఆధారాలు దొరికాయి. ముఖ్యంగా యేసు మారు మూల ప్రాంతంలో జీవించిన సంగతిని గురించి, రోమను సామ్రాజ్యపు మారుమూల పల్లె

ప్రాంతంలో జీవించాడు. ఘనంగా విస్తరించిన సామ్రాజ్యంలో మారు మూలాన యేసు ఉన్నందున, ఈయన్ను గురించిన వివరాలన్నగా తెలియవని తలుస్తాం. ఐతే, యేసు అనేక స్థలాలలో కనిపిస్తున్నాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : క్రొత్త నిబంధనలోని చరిత్ర సత్యాల్ని నిర్ధారించే క్రైస్తవేత్తర ఆధార గ్రంధాలు ఏవీ ఇప్పటివరకూ లభించలేదని మనలో పలువురు చెబుతున్నారు. ఇది నిజమా, కాదా?

**డా. డారెల్ బోక్:** .లేదు, ఇది అబద్ధం. యేసు పుట్టుకను నిర్ధారించే అనేక ఆధారాలు మనకు బైబిలు వెలుపట లభించాయి. యేసును గురించిన ముఖ్య సంగతులను తెలియ జేస్తున్నాయి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అవేమిటి?

**డా. డారెల్ బోక్:** .ఇది రోమా చరిత్రకారుడు రోమా గవర్నరు గురించి చెప్పినది. యూధా చరిత్రకారుడైన జోసీఫసు పొంతి పిలాతే యేసు మరణానికి కారకుడని "మన ప్రజలే" ఆయన్ను అప్పగించారని రాశాడు. ఇక్కడ ఒక యూధా చరిత్రకారుడు దీనిలో యూదుల పాత్రను తెలియజేస్తున్నాడు. యేసు ఒక ఇంద్రజాలీకుడని, మాంత్రికుడని చెబుతూ ఆయన అసాధారణ కార్యాలు చేశాడంటున్న యూదా గ్రంధాలు లభించాయి. జోసీఫసు కూడా దీన్ని గ్రంధంలో వ్రాసాడు. కనుక, నిర్ధారణ లభించడమేకాక, కొన్నిచోట్ల రెట్టింపు నిర్ధారణ లభించింది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : "యేసు క్రీస్తు ఎప్పుడు జన్మించాడు?" అనే ప్రశ్న విషయంలో క్రీ. పూ. 4, ఏప్రెల్ ముందు అని పలువురు చరిత్రకారులు తెలిపారు ఎందుకు? హేరోదు రాజు జీవిత కాలంలో యేసు పుట్టాడని, మత్తయి 2:1, లూకా 1:5 తెలుపుతున్నాయి. మత్తయి 2:15 ప్రకారం, యేసుకు రెండేళ్ళ వయసులో హేరోదు చనిపోయాడు. రోమను చరిత్ర గ్రంధాల్ని బట్టి, హేరోదు క్రీ. పూ. 4 లో మరణించాడని చరిత్రకారులు అన్నారు.

ఎందుకు? హేరోదు మరణించిన ఏడాది చంద్రగ్రహణమైనదని జోసీఫసు రాసాడు. అ గ్రహణం క్రీ. పూ. 4 మార్చి పన్నెండో తేదీ, వచ్చిందని ఖగోళ శాస్త్రజ్ఞులు లెక్కించారు. హేరోదు కుమారుడైన అర్కేలసు రాజైన తర్వాత క్రీ. పూ. 4లో పస్కా పండుగను ఆచరించారని కూడా జోసీఫసు రాసాడు. ఆ ఏడాది, ఏప్రెల్ 17 న పస్కా జరిగిందని చరిత్రకారులకు తెలుసు. మనమీ అంశాలన్నిటినీ కలిపి చూస్తే, హేరోదు మరణానికి ముందే క్రీస్తు జన్మించాడు గనుక యేసు క్రీ. పూ. 4, ఏప్రిల్కు ముందే లేదా క్రీ. పూ. 5 లో జన్మించి ఉండాలని సాక్ష్యాలు తెలుపుతున్నాయి.

ఇక, దీని తర్వాతి ప్రశ్న, నాలుగు సువార్తలు సత్యాన్ని తెలుపుతున్నాయా? వీటిల్లో దేనినైనా ప్రత్యక్ష సాక్షులు రాశారా? దీన్ని వివరించిన డా. జాన్ వార్విక్ మూంటిగోమెరి సందేశాన్ని మీరు వినాలని కోరితున్నాను. ఇతనికి రెండు Ph.D. లు చేశారు. న్యాయవాదిగా పనిచేస్తున్నారు.

డా. జాన్ వార్విక్ మోంటిగోమెరీ, : మొదటి సువార్తను లేవీయుడైన మత్తయి వ్రాశాడు. ఇతడు సుంకరి అపస్తలునిగా, యేసు శిష్యునిగా మారి, యేసు మాటల్ని విని, చేసిన పనుల్ని చూసి ఈ సువార్తను వ్రాశారు. నాల్గవ సువార్త రచయిత యోహాను శిష్యులందరిలో చిన్నవాడు, వారందరికంటే ఎక్కువ కలం బ్రతికాడు. ఇతడు ఎఫెస్సు నగరంలో 95 వ సంవత్సర ప్రాంతాల్లో మరణించాడు. ఇతని విద్యార్థుల్లో ఇద్దరు, ఆ పుస్తకాన్ని వ్రాసినది యోహానేనని ఇతర ప్రధాన సువార్తల రచయితలు ఎవరనే సంగతిని అతడు తమకు తెలియజేశాడని ఆ యిద్దరు తెలిపినట్లు తెలుస్తున్నది. రెండవ సువ్రతను అపోస్తలులలో ఒకడైన పేతురుకు స్నేహితుడైన మర్కు భక్తుడు వ్రాశాడు. ఇక లూకా సువార్తను, మిషనరీ ప్రయన్నాల్లో అపోస్తలుడైన పౌలుకు తోడుగా ప్రయాణం చేసిన వైద్యుడైన లూకా వ్రాశాడు పౌలుకు, అపోస్తలుడయ్యే అర్హతలున్నాయని మొదటి పదనొకండుగురు అపోస్తలులు అంగీకరించారు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్: :** తర్వాత యాకోబు, పేతురులున్నారు కదా.

డా. జాన్ వార్విక్ మోంటిగోమెరీ, : వారూ ఉన్నారు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్: :** అది నిజం కనుక ఏడుగురు ప్రత్యక్ష సాక్షులు, మేము అక్కడ ఉన్నామంటున్నారు. లేదా వీరు ఇతర సాక్షులతో సంప్రదించి మనకు తెలిపిన సమాచారాన్ని క్రొత్త నిబంధనలో చూస్తున్నాము. ఐతే ఈ కార్యక్రమాన్ని చూస్తున్న అనేకులు ఈ విదంగా తెలుస్తున్నారని గ్రహిస్తున్నాను. "కానీ డా. మోంటిగోమెరి, వీళ్ళందరూ యేసు శిష్యులే అని మీకు తెలుసు. వాళ్ళు ఆయన స్నేహితులు. వాళ్ళ విషయాన్ని ప్రకటించలేదా? నా ఉద్దేశం వాళ్ళు నిజంగా యేసు కొరకు నిలివబడి ఆయన గొప్పతనాన్ని వెల్లడించలేదా?" ఆ సమూహములో ఎవ్వరూ సందేహకులు లేరు, వాళ్ళందరూ యేసుకు స్నేహితులే. వాళ్ళు యేసును గురించి చెప్పేవి సత్యాలని మనమెలా తెలుసుకోగలము?

డా. జాన్ వార్విక్ మోంటిగోమెరీ, : ఇది నిజంగా చాలా ముఖ్యమైన ప్రశ్న. దీన్ని మనం నేరుగానే ఎదుర్కొని పరిశీలించాలి. దీన్లో మనం రెండు సంగతుల్ని గమనించాలి. మొదటిది, వీరు ప్రారంభదశలో క్రీస్తును విశ్వసించలేదు. నిజానికి, యేసు మరణం తర్వాత వారు మరలా చేపల వలల వద్ద పనిచేస్తున్నారు. కొంతకాలం తర్వాత వారు వ్రాసిన రచనలలో కనిపించిన విశ్వాసం ఇక్కడ వారి ప్రవర్తనలో లేదు. వారు ఆవిధంగా మారడానికి కారణం క్రీస్తు పునరుత్థానమే. తోమా విషయంలో దీన్ని గమనించగలం, నేనాయన చేతుల్లో గుర్తులు చూసి, నా వ్రేలు ఆ మేకుల గుర్తుల్లో పెడితేనేగాని నమ్మనని తోమా అన్నాడు. ఇది మొదటి అంశం.

ఇక రెండవ అంశం, యేసును గురించి వ్రాస్తున్న రచయితగాని లేక మరొకరిగురించి వ్రాస్తున్న రచయితగాని, ఎవర్ని గురించి వ్రాస్తున్నాడో అతడికి రచయిత రచయిత స్నేహితుడైనా వ్యతిరేక సాక్షులున్నప్పుడు వ్రాస్తున్నట్లైతే, ఆ రచనలలో ఎలాంటి వ్యత్యాసం కలుగదు. ఆ కాలంలో ఆదిమ అపొస్తలులు వీదుల్లోకి వెళ్లి యూదా శ్రోతల మధ్య, ముఖ్యంగా సమాజ మందిరాలలో క్రొత్త నిబంధనలో ఉన్న విధంగా ప్రసంగాలు చేశారు. ముఖ్యంగా యూదా మతనాయకులు యేసు క్రీస్తు సందేశాలను తీవ్రంగా ఎదురిస్తుండేవారు. ఇక్కడ, యేసుకు తీవ్ర వ్యతిరేకత ఉన్న ఈ స్థలంలో, ఈ శిష్యులు, వీరు యేసుకు స్నేహితులైనా, కాకపోయినా, యేసు జీవిత శేషాలను గురించి వ్యక్తిగతంగా తెలిసియున్న ఈ యూదుల మధ్య, ఆయన జీవితాన్ని గురించి అబద్ధాలను చెప్పి, తప్పించుకుని వెళ్లిపోగలరనే విషయం మనం ఊహించలేము.

*****

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : యేసు నిజంగా మృతులలోంచి లేచాడా లేదా అని నిర్ధారించేందుకు ఈ కార్యక్రంలో మనం చరిత్ర సాక్ష్యాదారాలను పరిశీలిస్తున్నాము. ఈ కార్యక్రమం ప్రారంభంలో, దీన్ని విమర్శిస్తున్న పండితులందరూ కూడా అంగీకరిస్తున్న పన్నెండు చరిత్రాత్మక సత్యాలను డా. గేరి హబెర్మాస్ చెప్పారు. వాటిని వివరించమని నేను ఆయన్ను అడిగాను.

**డా. గేరి హెబెర్మాస్:** .క్రైస్తవులు సువార్తలని అంటున్న వాటిల్లో యేసు మరణం సమాధి, పునరుత్థానం గురించి పలువురు పండితులు అనేక సంగతులను తెలుపుతున్నారు. దీన్లో కనీసం 12 సత్యాలున్నాయని నేననుకుంటున్నాను. పలువురు పండితులు ఇంకా ఎక్కువ సత్యాలను తెలుపుతున్నారు గానీ, విమర్శించే పండితులు కనీసం 12 సత్యాలను ఒప్పుకుంటున్నారు. అందరు పండితులు ఈ పన్నెండు సత్యాలను ఒప్పుకుంటున్నారన్న మాట.

1. యేసు సిలువపై మరణించాడు.

2. ఆయన్ను సమమది చేశారు. దీన్లో ఆశ్చర్యపడాల్సిందేమీలేదు. అందరూ చనిపోతారు పలువురిని సమాధిచేస్తారు.

3. మరణంతో ఆయన జీవితం ముగిసిందని నమ్మిన శిష్యులు నిరాశలో పడిపోయారు. అకస్మాత్తుగా మీ ప్రియమిత్రుడు చనిపోతే మీరు ఏమని తలుస్తారు?

4. దీన్ని ఎక్కువ మంది ఒప్పకోరని నాకు తెలుసు గాని, యేసును ఉంచిన సమాధి కొన్ని రోజులకే కాలీ అయిపోయినట్లుగా కనుగొనబడిందని పండితులంటున్నారు.

5. శిష్యులకు అనుభవాలు కలిగాయి, విమర్శకులు కూడా అంగీకరించేలా దీన్నిక్కడ చెబుతున్నాను. పునరుత్థానుడైన యేసును తాము ప్రత్యక్షంగా చూశామని శిష్యులు తమకు కలిగిన అనుభవాలను బట్టి నమ్మారు. యేసు తమకు ప్రత్యక్షమయ్యాడని వారనుకున్నారు.

6. ఇలాంటి అనుభవాల వలన ఈ శిష్యులు అనుమానంలోంచి వెలుపలికి వచ్చారు. వారు తమ నీడను చూసి భయపడేవారు యేసును అంగీకరించామని ఒప్పకునేందుకు భయపడేవారు. ఇప్పడు ధైర్యంగా పునరుత్థానాన్ని గురించి ప్రకటిస్తున్నారు.

7. ఆది సంఘంలో ఈ సందేశమే బోధలలో ప్రధానమైన అంశం. యేసు మరణం, సమాధి, పునరుత్థానం గురించి పౌలు, మొదటి కొరింథీ 15:3 లో చెప్పిన సంగతుల్ని గుర్తించుకోండి.

8. దీనిని కొద్దికాలం ముందు యేసు మరణించి సమాధి చేయబడిన యెరూషలేము పరిసరాల్లో ఈ సందేశం ప్రకటించబడింది.

9. ఈ భోదల ఫలితంగా సంఘం స్థాపించబడి ఎంతగానో ఎదిగింది.

10. ముఖ్యంగా ఆదివారం ఆరాధనలు జరిపించబడ్డాయి. యూదా విశ్వాసులకిది ఎంతో ముఖ్యమైనది.

11. మునుపు అవిశ్వాసిగా యున్న యాకోబు, తానే యేసును చూశానని "నమ్మి" మారుమనస్సు పొంది యేసును విశ్వసించాడు.

12. కొన్ని యేండ్ల తర్వాత, తనకు కలిగిన అనుభవంలో పునరుత్థానుడైన యేసు కనబడ్డాడని నమ్మిన పౌలు మారుమనస్సు పొందాడు.

నేనిక్కడేమి చెబుతున్నానంటే, యేసు లేచిన సమాధిని మినహాయిస్తే, ఈ పట్టిక సత్యమేనని విమర్శనాత్మక పండితులు ఒప్పుకున్నారు. వారిలో పలువురు శూన్యసమాధిని కూడా ఒప్పుకుంటున్నారు. దీన్ని గురించి నేను వ్రాసిన "**Historical Jesus"** పుస్తకాన్ని, ఇతరులు వ్రాసిన పుస్తకాలను మీరు పరిశీలిస్తే ఈ సంగతులను అంగీకరించే విమర్శక పండితుల పేర్లను చూడగలరు.

ఇప్పుడు మీరనవచ్చు " ఒక్క నిమిషం, పన్నెండా? ఫర్వాలేదు కానీ, ఇంకొంచం తగ్గించగలరా? మరికొంచం జాగ్రత్తగా ఎంచుకుని సందేహాత్మకులను మరింత మందిని చేర్చుకోగలరా?

సరే, నేను ఈ పట్టికను మధ్యస్తంగా, నాలుగు, ఇదు, ఆరు వరకు తగ్గించగలను. నేనే పట్టికను తగ్గించాలంటే, నేనీ విదంగా చెప్పవలసి ఉంటుంది. యేసు సిలువపై మరణించాడు తమ అనుభవాలను బట్టి పునరుత్థానుడైన యేసు తమకు కనిపించాడని శిష్యులు నమ్మారు. దీనిని బట్టి వారి జీవితాలు మారిపోయాయి, ఆ తరువాత, పునరుత్థానుడైన యేసు తనకు వ్యక్తిగతంగా కనిపించినందున, తాను యేసు నంగీకరించానని తార్సువాడిన పౌలు నమ్మాడు.

ఈ అంశంలోని నాలుగు సత్యాలను మనకు అందరూ తెలుపగలరు కేవలం ఈ నాలుగు సత్యాల ఆధారంగా యేసు మరణం పునరుత్థానమనే అంశాలపైన మనం వాదనను కొనసాగించి జయించగలము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఇక్కడ, విమర్శక పండితులు కేవలం ఇదు సత్యాలను మాత్రం అంగీకరించారు. కొందరు సందేశాత్మకులు 20 సత్యాల్ని చెబుతున్నారు. ఐతే ఈ 12 సత్యాల్లోంచి నాలుగింటిని తీసుకుని యేసు జీవించి, సిలువపై మరణించి, మృతుల్లోంచి లేచాడని నిరూపించవచ్చునని డా. హెబర్మాస్, ఈ అంశాన్ని గురించి నొక్కి చెబుతున్నాడు. ఆయన వాదనను వినండి.

**డా. గేరి హెబెర్మాస్:** .సరే, నాలుగు సత్యాల్ని మనం చూపించాము, తీవ్రంగా విమర్శించే పండితుల్లో పలువురు దీన్ని అంగీకరిస్తారనుకుంటాను, వీరు కొలబద్దకు మధ్యలోనూ ఎడమ వైపునా ఉంటారు. ఇక్కడ మీరు ఇద్దరిని కూడా చేర్చవచ్చు. పునరుత్థానమనేది ఆదిమ క్రైస్తవ భోదలలో ముఖ్యమైన అంశం. క్రీస్తూ వద్దకు వచ్చిన నాస్తికుడు యోహాను సహోదరుడు యాకోబును గురించి మీరేమంటారు? అంతేకాక క్రీస్తు పునరుత్థానం మొదట్లోనే తెలుపబడింది. మీరీ సంగతులనేమంటారు?

ఇక్కడ, నా అంశం ఇది. కొందరు విమర్శకులు పెద్దపట్టికనిస్తారు. నమ్మినవారు ఇరవై అంశాల నివ్వొచ్చు "ఇరవై అంశాలు వద్దు, పన్నెండుచాలన్నారు" పన్నెండు కంటే తక్కువైతే పనిజరుగుతుందా అంటే అందుకు నేను, నా యొద్ద "నాలుగు, ఐదు, ఆరు, ఏడు, దాదాపుగా ఎనిమిది ఉన్నా యన్నాను". ఇది ఎందుకు మధ్యస్తంగా చెప్పే సంఖ్య? ఎందుకంటే, ఎవ్వరూ లోకంలో కేవలం ఈ సత్యాలను మాత్రమే తెలుపరు. ఐతే నేను మధ్యస్తంగా పన్నెండుకు తగ్గిస్తున్నాను. తర్వాత నాలుగు, ఐదు, ఆరుకు నా వాదం ఇది. ఈ సిద్ధాంతాలతో అందరూ ఒప్పుకున్న సిద్ధాంతాలతోను యేసు మరణించి తిరిగి మృతులలోంచి లేచాడనడానికి మనకు తగినన్ని ఆధారాలు దొరికాయి. కేవలం మూడు సత్యాలతో మనం విజయంపొందగలం.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మంచిది వచ్చేవారం, యేసు పునరుత్థానం గురించిన మరిన్ని సాక్ష్యాదారాలను మనం పరిశీలించబోతున్నాం. ఇక్కడొక ప్రశ్న: యేసు నిజంగానే మృతుల్లోంచి లేచాడనే ఆధారం కనిపిస్తే ఏంచెయ్యాలి? ఇది మీకేమనిపిస్తుంది? మీకేమనిపించినా,తాను దేవుని కుమారుడనని యేసు యేసు చెప్పకున్న మాట నిజమని మాకు అనిపించాలి. నాపాపములకు, మీ పాపములకు పరిహారంగా సిలువపై మరణించాడని ఆయన ఈ భూలోకానికి వచ్చాడు.

ఐతే యసు జీవిత వివరాల్ని తెలుసుకుని, ఆయన మృతుల్లోంచి లేచాడని, దేవుని కుమారుడని నమ్మినంత మాత్రాన మీకు యేసు క్రీస్తుతో బలమైన వ్యక్తిగత సంబంధం ఏర్పడిందని, పాప క్షమాపణ పొంది పరలోకం వెళ్తామని అనుకోండి, మీ మీద మీకున్న నమ్మకాన్నంతటిని యేసు పైకి బదిలీ చేయాల్సిన సమయం తప్పక వస్తుంది. మీరు పాపుల్ని ఆయన ఎదుట ఒప్పకుని, మీ పాపాలను ఆయన మాత్రమే క్షమించగలడని నిత్యజీవాన్నిచ్చి, మీ జీవితంలోకి వస్తాడని నమ్ముతున్నానని చెప్పండి.

ఆశిస్తే, యేసుతో అలాంటి సంబంధాన్ని మీరిప్పడే ప్రారంభించొచ్చు. ప్రారంభిస్తారా? ఐతే, నాతో కలిసి ఈ విధంగా ప్రార్థించండి. ప్రియ ప్రభువా! నీవే దైవసుతుడవని నమ్ముతున్నాను. సిలువ మరణంతో పాపపరిహారం చెల్లించావు. మూడవ దినమున సమాధిలోంచి లేచి సజీవుడవైనావు, మీరు నా జీవితంలోకి రండి, ఈ క్షణంనుండి మీరే నా ప్రభువు, మీరే నా రక్షకుడని నమ్ముతున్నాను. నన్ను రక్షించి నందుకు వందనాలు. మీరిలా ప్రార్థించినట్లైతే, ప్రభువు నామమున ప్రార్థిస్తే, రక్షణ దొరుకుతుందని బైబిలు చెబుతుంది. దేవుడిలా రక్షిస్తానని వాగ్దానం చేసాడు. మనుష్యుల జీవితంలో చేయాల్సిన ముఖ్యమైన ప్రార్థన ఇదే.

*********

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**


ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ **8977**

చట్టనూగా**, TN 37414** అమెరికా.

మా వెబ్ సైట్: **JAshow.org**